క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి



22వ వార్డులో ప్రచారం చేస్తున్న బుట్టా సాహితి

ఎమ్మిగనూరుటౌన్: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, అలాగే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకురాలు బుట్టా సాహితి కోరారు. ఆమె మంగళవారం పట్టణంలోని 22వ వార్డు గాంధీ నగర్‌లో కౌన్సిలర్ డిష్ కేశవరెడ్డితో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగనన్న మంజూరు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధిపొందిందని, అలాగే పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వివరించారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని, ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర శాప్ నెట్‌వర్క్ చైర్మన్ మాచాని వెంకటేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు నరేంద్రారెడ్డి, దామోదర్‌రెడ్డి, బాస్కర్ రెడ్డి, మాచాని రఘు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన



నందవరంలో ప్రచారం చేస్తున్న బుట్టా ప్రతుల్

నందవరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న జనరంజక పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా ప్రతుల్ అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగాలన్నా, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా మళ్లీ సీఎంగా జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, సర్పంచ్ తోట సావిత్రి, నాయకులు ఎల్లాగౌడ్, రమేశప్పగౌడ్, మీసాల సంపత్‌గౌడ్, చాంద్‌తాత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ వాయిదా

ఆదోని రూరల్: ఈనెల 11వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా, ఎండ తీవ్రత వల్ల జూన్ నెల 29వ తేదీకి మార్చినట్లు ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను, సివిల్ కేసులు, మోటార్ వాహన ఆక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీయే రాజమార్గమని, కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

8 మంది వలంటీర్ల రాజీనామా

ఆదోని రూరల్: మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో 8 మంది వలంటీర్లు మంగళవారం విధులకు రాజీనామా చేస్తూ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయశేఖరరావుకు పత్రాలను అందించారు. మండలంలోని నారాయణపురం సచివాలయం నుంచి వలంటీర్ శృతి, హాన్వాలు సచివాలయం నుంచి లకేష్, ఫాతిమా, దస్తగిరిబీ, బల్లేకల్ సచివాలయం నుంచి సిద్దేశ్వరి, శాంతి, నాగనాథనహల్లి సచివాలయం నుంచి నిర్మల, ఇస్వీ సచివాలయం నుంచి రఘుపతి రాజీనామాలు చేశారు.

ప్రజారోగ్యానికి సురక్ష

గోనెగండ్ల: గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చేపడుతున్నట్లు డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఆయన మంగళవారం మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు కార్తీక్, లీల ఓపీ ద్వారా 360 మందికి ఆరోగ్య పరీక్షలు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, మూత్రం, మలేరియా, డెంగ్యూ, దీర్ఘకాలిక వ్యాధులు తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎంపీహెచ్‌ఈఓలు హనుమంతు,పరమేష్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేయొద్దు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో కొళాయిల ద్వారా వచ్చే మంచినీటిని వృథా చేయవద్దని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మంగళవారం పట్టణ వాసులకు సూచించారు. అలాగే గుడికల్ చెరువు నీటిలో స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, వాహనాలు శుభ్రం చేయడం లాంటివి చేయకూడదన్నారు. అదేవిధంగా రైతులు మోటార్ల ద్వారా పైపులు పెట్టి నీటిని పొలాలకు తరలించడం నిషేధమన్నారు. తాగునీటి అవసరాలకు ఉపయోగించే నీటిని మలినం చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కొళాయిల ద్వారా వచ్చే నీటిని కాచివడబోసి చల్లార్చుకుని తాగాలన్నారు.

చంద్రబాబుకు అవ్వాతాతల ఉసురు తప్పదు



ఆత్మీయ సమావేశానికి హాజరైన పెస్టిసైడ్స్, ఎరువుల వ్యాపారులు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ఆదోని టౌన్: ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీని అడ్డుకుని దాదాపు 70 మంది వృద్ధుల మరణాలకు కారణమైన చంద్రబాబుకు అవ్వాతాతల ఉసురు తగులుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. మహిళల ఉసురు పోసుకున్న నేతలెవరూ బాగుపడ్డ సందర్భాలు లేవన్నారు. ఎమ్మెల్యే మంగళవారం స్థానిక 26, 27 వార్డుల పరిధిలో జీబీ కాంప్లెక్స్, హవన్నపేట సర్కిల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై నుంచి ఓటర్లు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జగనన్న పాలనలో 58 నెలలుగా 1వ తేదీ తెలవారకముందే అవ్వాతాతలు, వికలాంగులు, ఒంటరి మహిళలకు వలంటీర్ల ద్వారా పింఛన్లు అందించారని చెప్పారు. ఎలక్షన్ కోడ్‌ను అడ్డం పెట్టుకుని చంద్రబాబు జేబు సంస్థ ద్వారా ఫిర్యాదు చేయించి వలంటీర్ల సేవలను దూరం చేయడంతో పింఛన్‌దారులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుని జగనన్నపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్ చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం తదితర పథకాల చివరి విడత నిధులు మంజూరు కాకుండా అడ్డంకులు కల్పించాడన్నారు. జగనన్న ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులకు అండగా నిలవడం జరిగిందన్నారు. 58 నెలల పాలనలో విద్యార్థులకు, బడుగు, బలహీనవర్గాలకు ప్రతిఒక్కరికీ సీఎం జగనన్న మంచి చేశారని వివరించారు. ఆదోనిలో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే బహిరంగ సవాల్ విసిరారు. రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.25 కోట్లతో ప్రభుత్వ నూతన భవనాల నిర్మాణాలు, పాలిటెక్నిక్, ఉర్దూ కళాశాలలు, పట్టణంలో సందుసందునా కాలువలు, రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇది కాదా అభివృద్ధి అని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. ఆదోనిలో వాల్మీకులను రాజకీయంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎమ్మెల్సీగా డాక్టర్ మధుసూదన్‌ను, చైర్‌పర్సన్‌గా తనను, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్‌లుగా వాల్మీకులను ఎంపిక చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

ఆదోని టౌన్: ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలని, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఫెస్టిసైడ్స్, ఎరువుల వ్యాపారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ద్వారకా ఫంక్షన్ హాల్‌లో ఫెస్టిసైడ్స్, ఎరువుల వ్యాపారులతో ఆ సంఘం ప్రెసిడెంట్ అశోకానందరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఎంతో చేశామని, ఈ దఫా కూడా జగనన్నను గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తామని, ధరలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యాపారుల ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీఇచ్చారు.

అధికార దాహంతో కూటమి కుట్రలు



పెద్దభూంపల్లిలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి కలశాలతో స్వాగతం పలుకుతున్న బాలికలు

మంత్రాలయం/కోసిగి: రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కుట్రలు పన్నుతోందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం కోసిగి మండలం చిన్నభూంపల్లి, పెద్దభూంపల్లి, ఐరన్‌గల్, జంపాపురం, సజ్జలగుడ్డం గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఒంటరిగా ఢీకొనే ధైర్యంలేక టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తులతో పోటీకి సిద్ధపడ్డారని వివరించారు. ఆయన ఎన్ని పొత్తులు పెట్టుకున్నా.. ఎత్తులు వేసినా జగనన్నను ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. పెత్తందార్లందరూ ఏకమైనా అధికారంలోకి రావడం కలేనని ఎద్దేవా చేశారు. ప్రజలు టీడీపీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పారదర్శక పాలనతో సీఎం జగనన్న ప్రజల హృదయాలను గెలుచుకున్నారని, పేదల సంక్షేమం కోసం ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతగా శ్రమించలేదని చెప్పారు. కూటమి మేనిఫెస్టో అంతా బూటకమేనని విమర్శించారు. అమలుకు సాధ్యం హామీలను మేనిఫెస్టోలో పొందుపర్చారని విశదీకరించారు. రేపటి పోలింగ్ రోజు ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తుంటే చంద్రబాబు గూబ గుయ్యిమంటుందని వ్యాఖ్యానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభంజనంతో ఎన్నికల తర్వాత టీడీపీ కార్యాలయాలు మూత పడక తప్పదన్నారు. ప్రజలు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్‌కు వేసి గెలిపించాలని ప్రార్థించారు.

ఊరూరా ఘన స్వాగతం

వైఎస్సార్‌సీపీ నేతలపై ఊరూరా ప్రజల అభిమానం వెల్లువెత్తుతోంది. అభిమాన నేతల ప్రచారాలకు బ్రహ్మరథం పట్టడంతో పాటు ఘన స్వాగతాలు పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి పెద్దభూంపల్లి మహిళలు కలశాలు, పుష్పవృష్టితో ఘన స్వాగతం పలికారు. చిన్నభూంపల్లి, జంపాపురం, సజ్జలగుడ్డం, ఐరన్‌గల్లు, పెద్దభూంపల్లి గ్రామాల్లో బాణసంచా పేల్చి గజమాలలతో సత్కరించారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ మురళీమోహన్ రెడ్డి, మండల కన్వీనర్ బెట్టనగౌడ్, ఎంపీపీ ఈరన్న, శ్రీనివాసరెడ్డి, రామాంజనేయులు, అరోన్, నరసమ్మ, లక్ష్మి, ఉసేని తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలుద్దాం



వృద్ధులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

గోనెగండ్ల: అధికారం కోసం కుట్రలు చేస్తున్న టీడీపీ కూటమికి మరోసారి ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం పార్టీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డితో కలిసి ఉదయం పెద్దనేలటూర్, చిన్న నేలటూర్, గాజులదిన్నె, సాయంత్రం నెరుడుప్పల, పిల్లిగుండ్ల, ఒంటెడుదిన్నె, ఎర్రబాడు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్ జగనన్నతో పోటీ పడలేక చంద్రబాబు పొత్తులతో వస్తున్నాడన్నారు. 2014లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను పట్టించుకోలేదని గుర్తుచేశారు. వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని స్పష్టం చేశారు. అలాంటి చంద్రబాబు మళ్లీ ఇప్పుడు బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకొని తప్పుడు హామీలతో వస్తున్నాడని తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆయన ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని వివరించారు. గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు. పారదర్శక పాలన, పేదలకు మరింత మేలు జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం చిన్నమరివీడు గ్రామ సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి పట్టాలెక్కాయని, ఇది కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని బీఆర్ బసిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా సంక్షేమం, అభివృద్ధిని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసి చూపించారన్నారు. ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసి పేదల ఆర్థిక స్థితిగతులను మార్చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఎన్ని జెండాలు జతకట్టినా సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు అలువాల ప్రమోద్‌కుమార్ రెడ్డి, బందెనవాజ్, రావూఫ్, లోక్‌నాథ్ రెడ్డి, జహంగీర్, కుమారస్వామి, అమరేశ్వరప్ప, మురళినాయుడు, సోమన్న, వీరేష్, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కాశీరెడ్డి, రాముడు, కేశవ రెడ్డి, జేమ్స్, గోవింద్, రాఘవేంద్ర రెడ్డి, సుధానాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఒకలా.. ఏపీలో మరోలా

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నిధుల విడుదలకు అనుమతించిన ఈసీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎందుకు వివక్ష చూపుతోందని, అక్కడి పార్లమెంట్ ఎన్నికల్లో లేని కోడ్ ఇక్కడ ఎందుకు వర్తిస్తుందని ప్రశ్నించారు. ఎన్డీఏతో జతకట్టిన టీడీపీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని దీనికి ఈసీ వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థుల పొట్టకొట్టే నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ అద్భుతమని అసెంబ్లీలో చెప్పిన టీడీపీ ఇప్పుడు స్వార్థ రాజకీయాల కోసం దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.

ఈసీ, టీడీపీ శైలితో పేదలకు అందని పథకాలు

ఎమ్మిగనూరుటౌన్: ఎన్నికల కమిషన్ నిర్ణయాలు రాష్ట్రంలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నాయని బుట్టా రేణుక పేర్కొన్నారు. ఆమె మంగళవారం భర్త శివనీలకంఠతో కలిసి శిల్పా ఎస్టేట్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి తేదీల వారీగా పథకాలను అమలుచేస్తోందన్నారు. వివిధ పథకాలకు సంబంధించి చివరి విడత నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమకావాల్సి ఉండగా టీడీపీ కుట్రపూరితంగా ఎలక్షన్ కమిషన్ ద్వారా అడ్డుకుంటోందన్నారు. చేయూత కింద ఒక్కో మహిళకు రూ. 18750 ప్రకారం 26,98,931 మందికి రూ.5,065 కోట్లు, ఖరీఫ్ పంట నష్టపరిహారం 4,19,583 మంది రైతులకు రూ.1,294 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ 9,44,665 మంది విద్యార్థులకు రూ.708.7 కోట్లు, ఈబీసీ నేస్తం కింద 4,19,583 మందికి రూ.629 కోట్లు, ఆసరా కింద రూ.1839 కోట్లు లబ్ధిదారులకు అందక నిలిచిపోయాయని వివరించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా చంద్రబాబు రాజకీయ కక్షతో ఈసీకి ఫిర్యాదు చేసి లబ్ధిదారులకు చేరకుండా నిలిపివేయించారన్నారు. పింఛన్ల పంపిణీలో వలంటీర్ల సేవలను నిలిపివేయించిన టీడీపీ 70 మంది వృద్ధుల మృతికి కారణమైందని, ఇప్పుడు సంక్షేమ పథకాలను నిలిపివేయించేందుకు బీజేపీతో కలిసి కుట్ర పన్నిందని విమర్శించారు.



మాట్లాడుతున్న బుట్టా రేణుక

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

ఆదోని అర్బన్: ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి రాకేష్ సూచించారు. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో పట్టణంలోని చిన్నశక్తిగుడి ఏరియాలో ప్రజలకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని, మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ఎవరైనా బెదిరింపులకు గురిచేస్తే తమకు తెలియజేయాలని, బెదిరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ, డీఎస్పీ శివనారాయణస్వామి, తహసీల్దార్ హసీనాసుల్తానా, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వన్‌టౌన్ సీఐ తేజమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు వేయాలి

ఆదోని అర్బన్: అర్హులైన ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని టూటౌన్ సీఐ గోపీ ప్రజలకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్, డీఎస్పీ శివనారాయణస్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని చందసాదర్గా వద్ద ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రతి ఒక్కరూ నచ్చిన నాయకునికి ఓటు వేయవచ్చని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఉరుకుందలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు,



కామవరంలో వైఎస్సార్‌సీపీలో నాయకులు

కౌతాళం: మండల పరిధిలోని ఉరుకుంద గ్రామానికి చెందిన నవీన్‌కుమార్, ఆసది కుబేర్, జయప్ప, బస్సాపురం సామెల్, జయపాల్‌లతో పాటు పలువురు ఉరుకుంద ఈరన్నస్వామి ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ నాయకుడు నాగరాజ్‌గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మండల పరిధిలోని కామవరం గ్రామంలో బోయ వీరేష్, కురువ దేవేంద్ర, వందగల్ విజయ్‌కుమార్ కౌతాళం సింగల్ విండో మాజీ అధ్యక్షుడు వీరసేనరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నవీన్‌కుమార్, జయప్ప, కుబేర్, సామెల్ జయపాల్ మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి తెలుగుదేశం పార్టీలో ఉన్నా ఎలాంటి అభివృద్ధి లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు

ఆస్పరి: మండలంలోని శంకరబండ బస్టాప్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల సొసైటీ మాజీ చైర్మన్ కేశవరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. సీఐ హనుమంతప్ప, కుటుంబ సభ్యులు చెప్పిన మేరకు ఆస్పరికి చెందిన కేశవరెడ్డి ఆస్పరి నుంచి స్కూటర్‌పై ఆదోనికి వెళ్తుండగా శంకరబడ బస్టాప్ వద్ద ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



3వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నమూనా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప

ఎమ్మిగనూరురూరల్: రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకకు భారీ మేజార్టీ తీసుకురావాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని 3వ వార్డులో కౌన్సిలర్ స్వాతి, 1వ వార్డు కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వార్డులో ఇంటింటికీ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలు అందాయా? అందితే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ



ఓటు వేసేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్న ఉద్యోగులు

ఆదోని రూరల్: ఆదోని-146 నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని మంగళవారం ఆదోని ఆర్వో, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రెండో రోజు ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 727 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు. ఇతర జిల్లాలకు చెందిన 60 మంది ఉద్యోగులు సైతం ఓటు వేయడంతో రెండో రోజు మొత్తం 787 మంది ఓట్లు పోలైనట్లు తెలిపారు.

● ఆదోని మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే ఆదోని ఎంపీఐ సిసిరాదీప్తి, తహసీల్దార్ హసీనాసుల్తానా, ఆదోని ఎంపీడీఓగా పనిచేసి బదిలీ అయిన గీతావాణి, ఆయా శాఖల అధికారులు నెహ్రూ మెమోరియల్ స్కూల్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎమ్మిగనూరులో ఓటు వేసిన 1056 మంది

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో రెండోరోజైన మంగళవారం ఫెసిటేషన్ సెంటర్‌లో 1056 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకున్నారు. ఇందులో ఇతర జిల్లాల వారు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసినట్లు రిటర్నింగ్ అధికారి చిరంజీవి తెలిపారు.

విస్తృతంగా ఇంటింటి ప్రచారం

కోసిగి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. మంగళవారం సాయంత్రం కోసిగి సిద్దప్ప పాళెంలో గానిగి వీరస్వామి, ముకుంద కృష్ణమూర్తి, కొరివి నాగరాజు, కడపాళెంలో ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మెంబర్ బుల్లి నరసింహులు, శ్రీరామనగర్‌లో ప్రతాప్, జంపాపురం బసవరాజులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కోసిగి అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటువేసి జగనన్నను ముఖ్యమంత్రిగా, వై.బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిద్దప్ప పాళెంలో నమూనా ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమ సారథి వైఎస్ జగన్

కౌతాళం: ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, నాగరాజ్‌గౌడ్, గురునాథ్‌రెడ్డి, నదిచాగి ఎంపీటీసీ లింగన్నగౌడ్ గ్రామ ఇన్‌చార్జి రామన్నగౌడ్ అన్నారు. వారు మంగళవారం కౌతాళంతో పాటు ఉరుకుంద, నదిచాగి, బాపురం, చూడి, రొడూరు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో సంక్షేమాభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు. నాయకులు రాఘవేంద్రరెడ్డి, అబ్దుల్‌సమద్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీని గెలిపిస్తే పథకాలు ఉండవు



పెద్దకడబూరులో ఉపాధి కూలీలకు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

పెద్దకడబూరు: మండల పరిధిలోని బాపురం గ్రామంలో మహిళా నేతలు ప్రియాంకరెడ్డి, కుమారి రెడ్డి ముందుగా గంగామాత దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ఆలయ పీఠాధిపతులు బసలింగమ్మవ్వ ఆశీసులు తీసుకున్నారు. ఆమెను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. అనంతరం గ్రామంలో తిరిగి ఓట్లు అభ్యర్థించారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, విజయేంద్రరెడ్డి, రామాంజినేయులు తదితరులు ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే మరింతగా సంక్షేమ పథకాలు అందుతాయని, టీడీపీ గెలిపిస్తే పథకాలు రద్దవుతాయని వివరించారు. అలాగే కంబదహాల్ గ్రామంలో పార్టీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి

నందవరం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని సర్పంచ్ బైటిగేరి శివన్న, మాజీ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, రాజేష్‌కుమార్ పిలునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గంగవరం, నాగలదిన్నె గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు జయరామిరెడ్డి, నీలకంఠరెడ్డి, దస్తగిరి, కాసీం, రంగన్న, ఆదెన్న పాల్గొన్నారు.



నాగలదిన్నెలో ప్రచారం చేస్తున్న నాయకులు